# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 175
పేజీలు : 08 | వెల: రూ.5/-

బుధవారం
ఏప్రిల్ 09, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



2లో..

## పేదల మనసు దోచుకున్న సీఎం రేవంత్

- వారి కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



# దిగొచ్చిన వడ్డీ రేట్లు

**కీలక వడ్డీ రేట్లను సవరించిన ఆర్‌బీఐ**

- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్య పరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు

విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడిరచారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు– తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు– తగ్గించినట్లు– ఆయన తెలిపారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి.

రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు– తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. (మిగితా 2వ పేజీలో..)






8లో..

## 27న బీఆర్ఎస్ రజితోత్సవ సభ

- లక్షలాదిగా తరలి వెళదాం..
- 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు


8లో..

## ఇక ఊరుకునేది లేదు

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ లీ
- ఘనంగా వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం
- నూతన కమిటీ ఎన్నిక



## పోలీస్ కుటుంబానికి భద్రత చెక్

**అందజేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్**

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన మరణించిన సదానందం కుటుంబానికి పోలీస్ భద్రత విభాగం మంజూరు చేసిన రూ.7,89,920 చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా బుధవారం సదానందం కుమారుడికి అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై సీపీ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు. – వరంగల్ వాయిస్, క్రైం

# దిగొచ్చిన వడ్డీ రేట్లు

- కీలక వడ్డీ రేట్లను సవరించిన ఆర్‌బీఐ
- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్య పరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు



(మొదటి పేజీ తరువాయి..) రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు– ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మారాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు.

**గృహ, వాహన రుణాల వడ్డీ రేట్లు తగ్గే ఛాన్స్..**

వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. 2025–26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు– 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ద్రవ్యోల్బణం 4 శాతానికి దిగి రావొచ్చు.. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025–26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి.

**బంగారం రుణాలపై ఆంక్షలు..**

బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగి ఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.




## 12వేల మందికి ఏకరూప దుస్తులు

- జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్
- మహిళా సమాఖ్య సభ్యులతో అవగాహన సమావేశం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వైవీ గణేష్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని హనుమకొండ, కాజీపేట, పరకాల, హసన్ పర్తి మండలంలోని 141 పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుడుతున్న మహిళా సమాఖ్య సభ్యుల అవగాహన కార్యక్రమం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీ గణేష్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోరి 141 పాఠశాలల్లో చదువుతున్న 12 వేల మంది విద్యార్థులకు సకాలంలో ఏకరూప దుస్తులు అందించాలని సూచించారు. ప్రతీ విద్యార్థి కొలతలు తీసుకొని నిర్దేశించిన నమూనాలో కుట్టి ఇవ్వాలన్నారు. నాణ్యమైన దారం, గుండీలను ఉపయోగించాలని డబుల్ కుట్టు వేయాలని సూచించారు. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి అబ్బాయిలకు చొక్కా, నిక్కర్, ఆరవ తరగతి నుంచి 12 వ తరగతి అబ్బాయిలకు చొక్కా, ప్యాంట్ కుట్టాలన్నారు. అదే విధంగా ఒకటవ తరగతి నుంచి 3 వ తరగతి బాలికలకు చొక్కా లాంగ్ ఫ్రాక్, 4 వ, 5 వ తరగతి విద్యార్థినులకు చొక్కా, లంగా అదేవిధంగా 6 నుంచి 12 తరగతి అమ్మాయిలకు పంజాబి డ్రస్ కుట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ సంవత్సరం నుంచి జతకు రూ.75 కేటాయించామని వెల్లడించారు. బట్ట రాగానే సీఓలకు అందజేస్తామని తెలిపారు. 31 మే నాటికి పూర్తి స్థాయిలో కుట్టి పాఠశాలలకు అందచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, మెప్మా జిల్లా భాద్యులు రజిత, మండల విద్యాశాఖ అధికారులు మనోజ్, నెహ్రూ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడియం పర్యటనలో అపశృతి

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్‌పూర్ :** స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో బుధవారం కడియం శ్రీహరి పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. ఓ షాపు ప్రారంభోత్సవానికి కడియం శ్రీహరి రావడంతో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణ సంచా కాల్చారు. దీంతో పక్కనే ఉన్న టెంట్ కు మంటలు అంటుకున్నాయి. అది పాక్షికంగా కాలిపోయింది. అప్రమత్తమైన పార్టీ నాయకులు, పోలీసులు హుటాహుటిన మంటలపై నీళ్లు చల్లారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## పేదల మనసు దోచుకున్న సీఎం రేవంత్

- వారి కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రం ఎస్సీ కాలనీలోని సన్న బియ్యం లబ్దిదారుడు తాటికొండ యాదమ్మ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యం

- పెండింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ వాయిస్, జనగామ :** ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యుడు కడియం శ్రీహరి దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా పేర్కొన్నారు. ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరేలా చర్యలు తీసుకోవాలని బుధవారం అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, చీఫ్ ఇంజినీర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. శ్రీహరి మాట్లాడుతూ, దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సాగునీరు అందుతున్నదని, పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నెల సమీక్ష నిర్వహించి, పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. మల్లన్నగండి లిఫ్ట్–1, లిఫ్ట్–2 పనులను జూలైలోపు పూర్తిచేయాలని, అలాగే డిసెంబర్ నాటికి అశ్వరావుపల్లి ప్రధాన కుడి కాలువ పనులు ముగించాలన్నారు. ఆర్ఎస్ ఘనపూర్ నుంచి నవాబుపేట ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు తక్షణమే ప్రారంభించాలన్నారు. అన్ని డిస్ట్రిబ్యూటరీలు, మైనర్ కెనాల్స్ లో చెత్త, గుర్రపుడెక్క లాంటి అడ్డంకులను తొలగించి, కెనాల్స్ ను బలోపేతం చేయాలని, రెగ్యులేటర్లు, షెటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒకప్పుడు తీవ్ర కరువు బాధితంగా ఉన్న ఈ ప్రాంతానికి, దేవాదుల ప్రాజెక్టు ప్రారంభం తర్వాత సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులు సమన్వయంతో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్డీసీలు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, నీటి పారుదల శాఖ అధికారులు, నియోజకవర్గ ఏజెన్సీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయం

**◆ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**వరంగల్ వాయిస్, జనగామ :** పేదల కడుపు నింపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం విప్లవాత్మక నిర్ణయమని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అన్నారు. బుధవారం, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యుడు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్యలు ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీలో గల సన్న బియ్యం లబ్ధిదారులు తాటికొండ యాదమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలోనే మొదటిసారిగా పేదలు కడుపునిండా అన్నం తినాలనే ఒక మంచి ఆలోచనతో ఎక్కడా లేని విధంగా ఆహార భద్రత కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇదొక విప్లవాత్మకమైన నిర్ణయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఈ పథకంపై రూ. 13,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంతకు ముందు సన్న బియ్యం తినాలని ఉన్నప్పటికీ, ఆర్థిక స్థితిగతుల మూలంగా ఎందరో పేదలు దొడ్డు బియ్యం తింటున్నారని, అలాంటి వారి కోసం ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేసి, పేదల ఆశలను నెరవేరుస్తోందని వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి పేదవాడికి నాణ్యత గల ఆహారాన్ని అందించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని (335) రేషన్ దుకాణాల ద్వారా (1,61,264) అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని, ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గర్భంతో ఉన్న గోవు హత్య


**దుండగులను కఠినంగా శిక్షించాలి**

**డా. మోహనకృష్ణ భార్గవ డిమాండ్**



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా కేంద్రంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని శామీర్ పేట్ రోడ్డులో గల రైతు అన్రెడ్డి పురుషోత్తం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పాడి గోవు, ఆరవ నెల గర్భంతో ఉంది. ఈ గోవుపై మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగలు అత్యంత కిరాతకంగా గొడ్డలితో గోవు వెనుక పృష్ఠ భాగంపై దాడి చేసి నరికి చంపారు. గోవు మరణంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది. ఆ గోవు తమ కుటుంబంలో భాగస్వామిగా పోషిస్తున్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ విషయం తెలిసిన వెంటనే బుధవారం తెల్లవారుజామున ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గోశాలలో కట్టేసి ఉన్న గోవు తాడు తెంచి, అక్కడే ఉన్న గొడ్డలితో గర్భంపై, వెనుక పృష్ఠ భాగంపై అతి కిరాతకంగా దాడి చేసిన దృశ్యాలు, రక్తపు దారలను చూసి కంటతడి పెట్టారు.. హృదయ విదారక పరిస్థితుల్లో ఉన్న రైతు కుటుంబానికి భరోసా ఇచ్చారు.. అత్యంత కిరాతకంగా, మానవత్వ విలువలు మంటగలిపే దుశ్చర్యకు పాల్పడిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు మనుషుల్లో రాక్షస, పైశాచికత్వానికి గుర్తులని హిందువులు తల్లిగా, ముక్కోటి దేవతా స్వరూపంగా పూజించే గోవుని, అది కూడా నిండు గర్భిణినిపై దాడి, హింసాకాండ, ఒక మతానికి కాదు, యావత్ సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. ఇటువంటి ఘటనలు జరుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని, ఏనిమల్ ఆక్ట్, కవ్ ఆక్ట్ ప్రకారం నింధితుడికి పడే శిక్ష ఇటువంటి రాక్షసులకు గుణపాఠంగా మారాలన్నారు. కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, చిక్కుడు నగేష్ పాల్గొన్నారు.

# క్రీడాకారిణి శ్రీజకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల జరిగిన "కేలో ఇండియా యూత్ గేమ్స్" నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో ఫెన్సింగ్ క్రీడలో కంచు పతకం (బ్రోన్జ్ మెడల్) గెలుచుకున్న గొర్రె శ్రీజకు బుధవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘన సన్మానం అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆమెకు మెడల్‌ను అందిస్తూ, శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. శ్రీజను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, కేలో ఇండియా నేషనల్ గేమ్స్‌లో కంచు పతకం సాధించడంలో కృషి చేసిన శ్రీజ తండ్రి గొర్రె కిరణ్, కోచ్ సురేష్‌ను ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి అభినందించారు. అంతేగాక, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడంలో ముందుంటుందని, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. శ్రీజ మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో మెరవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ కోచ్ సురేష్, కృష్ణ, టీఎస్ఏ ప్రభాకర్ రెడ్డి, సందీప్ కుమార్, జ్ఞానేంద్ర ఫౌండేషన్ పవన్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ వాయిస్, పరకాల :** విద్యార్థి దశలోనే ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆశయాలను నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై, విద్యార్థి సమస్యలపై పోరాడుతూ వాటికి పరిష్కారం చూపిన ఎంతో మంది నాయకులు నేడు రాజకీయంగా అత్యున్నత స్థాయికి ఎదిగారు. ముఖ్యంగా ఏఐసీసీ నాయకురాలు, టీపీసీసీ ఇంచార్జ్ కుమారి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఏఐసీసీ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు ముకుల్ వాస్నేక్ (మహారాష్ట్ర), అల్కా కపూర్, మాజీ శాసన సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), తెలంగాణ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ ఎండీ అజ్మతుల్లా హుస్సేన్, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ నాగరిగారి ప్రీతం, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్, ఫిషరీస్ కో–ఆపరేటివ్ సమాఖ్య ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ మొదలైన ప్రముఖులు ఎన్ఎస్ యూఐ నుంచి రాజకీయ జీవితం ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగినవారే. వీరి ప్రయాణం ఎన్ఎస్ యూఐ వల్లే సాధ్యమైందని, ఎన్ఎస్ యూఐ అనుబంధ సంఘం ద్వారా ఉద్యమించడమే భవిష్యత్ నాయకత్వానికి బలమైన పునాది అని పరకాల నియోజకవర్గానికి చెందిన "మడికొండ బ్రదర్స్" పేర్కొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్ యూఐ జెండా మోస్తూ పార్టీకి నిబద్ధతతో సేవలందించామని గర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సోదరీ, సోదరులకు ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్ యూఐ వేదికగా రాజకీయ మార్గాన్ని ఎంచుకున్న ప్రతి యువతికి ఇది ఉత్తమ ఉదాహరణగా నిలుస్తుందని వారు తెలిపారు.

# బీఆర్ఎస్ రజితోత్సవ సభను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి పిలుపునిచ్చారు. బుధవారం పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అదేశాల మేరకు సన్నాహక సమావేశం నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి జన సమీకరణ తదితర అంశాల పై కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బీఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయటానికి కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, నడికూడ మండల అబ్జర్వర్ కోరే రమేష్, సమన్వయ కమిటీ సభ్యులు మేడిపల్లి శోభన్, భీముడి నాగిరెడ్డి, మచ్చ రవీందర్, చందా కుమారస్వామి, మండల యూత్ నాయకులు పోచంపల్లి రఘు, సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ, దురిశెట్టి వెంకటేష్(రేవంత్), దండు సుధాకర్, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలలో పోషక విలువలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వేసవికాలంలో ద్రవపదార్థాలు శరీరానికి తేమను అందించి, డిహైడ్రేషన్ నుంచి రక్షిస్తాయని, అలాగే శక్తిని అందించే పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని రికార్డ్ మిల్లెట్ హబ్ నిర్వాహకులు కుసుమ సురేష్, కవిత దంపతులు సూచించారు. బుధవారం హనుమకొండ సర్క్యూట్ హౌస్‌లోని స్పందన మానసిక వికలాంగులు, బధిరుల పాఠశాలలో విద్యార్థులకు అశ్వగంధ వంటి పోషకాలతో కూడిన చిరుధాన్యాల జావా, రాగి లడ్డూలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరంలోని పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సుచరిత రెడ్డి, ఉపాధ్యాయులు వసుధ, హరిత, అలేఖ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం 7వ వార్డు మాజీ కౌన్సిలర్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్ తండ్రి నల్లెల్ల ఐలయ్య మంగళవారం మరణించగా బుధవారం వారి అంతిమయాత్రలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సోదా రామకృష్ణ, హనుమకొండ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, నాయకులు దామ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై కవితది మొసలి కన్నీరు




**వరంగల్ వాయిస్, జనగామ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వైఖరి చూస్తుంటే చంపినోడే సంతాపం తెలిపినట్టుందని, బీసీలపై కవిత మొసలి కన్నీరును బీసీలు ఎప్పటికీ నమ్మరని, బీసీలకు అండగా ఉంటానని కవిత అనడం గొర్రెల మందకు తోడేళ్లు కాపలా ఉన్నట్టుంటుందని బీసీ సంక్షేమ సంఘం నేత, కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల పోరాటానికి కవిత మద్దతు అవసరం లేదన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూలే దంపతుల విగ్రహాలు ఎందుకు ఏర్పాటు చేయలేదో ముందు కవిత బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో కాదు, హైదరాబాద్ నడిబొడ్డున స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి అందులో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు మల్లేష్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీని నియమించాలన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ చేత కవిత ప్రకటింపజేయాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు సమయం ఇవ్వని ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరేనన్నారు. హైదరాబాదులోని సచివాలయం దగ్గరలో రెండు ఎకరాలలో జ్యోతిబాపూలే స్మృతి వనం ఏర్పాటు చేసి పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్టింపజేయాలన్నారు. జాతీయ, రాష్ట్ర ప్రాజెక్టులకు, ఎయిర్ పోర్టులు, నేషనల్ పార్కులకు మహాత్మా జ్యోతిబాపూలే పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** మండలంలోని నాంచారి మాదుర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సంకినేని అబ్బమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. కాగా, వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర దర్గయ్య, గాడిపెల్లి రాములు, గాడిపెల్లి ఎల్లయ్య, లింగాల శ్రీనివాస్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీతాల పెంపు హర్షనీయం



**వరంగల్ వాయిస్, బల్దియా :** ఐఎన్టీయూసీ గ్రేటర్ వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో 452 అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచినందుకు గాను బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ మురళీధర్, ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగారాజు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంచుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని 452 పారిశుధ్య కార్మికుల అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టియూసీ గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు పాశం రవి యాదవ్ మాట్లాడుతూ, కార్మికుల జీతాల పెంపుకు కృషి చేసిన మంత్రి కొండా సురేఖకు, ఎంపీ కడియం కావ్యకు, మేయర్ గుండు సుధారాణికి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు, అధికారులకు, కార్పొరేటర్లు, వింగ్ అధికారులందరికీ ఐఎన్టియూసీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ వేడుకలో ఐఎన్టియూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరబోయిన ఘుట్టయ్య యాదవ్, కార్యదర్శి మహేశ్, సదానంద చారి, శనిగారం లక్ష్మణ్, విజయలక్ష్మీ, ధనలక్ష్మీ, శ్రీకాంత్, శ్రీనాథ్, సమ్మయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజితోత్సవ సభ పండుగలా నిర్వహిస్తాం

### ◆ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరగనున్న రజితోత్సవ మహాసభలకు సన్నాహకంగా, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని సంగరబోయిన విజయ్ నాయకత్వంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అంకితంగా పనిచేస్తూ అనేక విజయాలను సాధించిందని, ఇది ప్రతి కార్యకర్త గర్వపడే విషయమన్నారు. రాబోయే రజితోత్సవ మహాసభలను ఒక పండుగలా జరిపించేందుకు ప్రతీ కార్యకర్త ముందుండాలని పిలుపునిచ్చారు. ఎల్కతుర్తిలో జరిగే ఈ మహాసభను అత్యద్భుతంగా నిర్వహించాలనే సంకల్పాన్ని వ్యక్తపరిచారు. వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకొని, సభకు హాజరయ్యే కార్యకర్తల కోసం మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు, భోజన ఏర్పాట్లు ప్రత్యేకంగా చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా భావించి సభలో పాల్గొనాలని, పార్టీ ఐక్యతను మరోసారి నిరూపించాలని కోరారు. సభ అనంతరం “చలో వరంగల్” వాల్ పోస్టర్‌ను కార్యకర్తల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు. 37వ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున గులాబీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. “భవిష్యత్ బీఆర్ఎస్‌దే –గులాబీ శ్రేణులు భరోసాగా ఉండాలి” అనే నినాదంతో, రాబోయే సభను ఘనవిజయం చేయాలనే సంకల్పాన్ని కార్యకర్తలు వ్యక్తపరిచారు.

## వడ దెబ్బతో వ్యవసాయ కూలీ మృతి



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురంకు చెందిన కుసుంబ మోతే రావు రోజువారి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజువారి లాగే ఏప్రిల్ 8న కూలి పనికి వెళ్తూ వడదెబ్బ తాకడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కుటుంబ యజమాని మరణించడంతో శోకసముద్రంలో మునిగిపోయారు. మోతే రావుకు భార్య కుమారుడు కూతురు ఉన్నారు.

## మజ్జిగ దాతలకు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో బుధవారం గుండు రమేష్–సరస్వతి దంపతులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్, కోశాధికారి దుస్స కృష్ణ, గుల్లపల్లి రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు అరె రమేష్, నమస్తే తెలంగాణ రిపోర్టర్, రాపెల్లి ఉపేందర్, నవ తెలంగాణ రిపోర్టర్ బావండ్లపల్లి కిరణ్, వేముల నాగరాజు, దాసి శివకృష్ణ, మండల చంద్రశేఖర్, క్యాతం శ్రీనివాస్, గాదె జగన్, మామిడాల సతీష్, బండారి రాజేశ్వరరావు, కానుగంటి పవన్, గాజుల రాజేష్, కోట నరేష్, వంగ ఐలయ్య, కూరపాటి సతీష్, చిలగాని రమేష్, అరికాల శ్రీనివాస్, క్యాతం రంజిత్ పాల్గొన్నారు.

## రామన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** గత 18 సంవత్సరాలుగా విద్యా రంగంలో నిలకడగా గొప్ప విజయాలను సాధిస్తూ, నవోదయ, సైనిక్, టీజీ గురుకుల సెట్‌లలో అనేకమంది విద్యార్థులకు సీట్లు పొందింపజేస్తూ, మండల, జిల్లా స్థాయిలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంటున్న కొప్పుల గ్రామ రామన్ కాన్సెప్ట్ స్కూల్ ఈ ఏడాది మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి, మరోసారి పాఠశాల ప్రావీణ్యాన్ని రుజువు చేసింది. నామని నిత్య శ్రీ, దిండిగాల జీవిక, బండారి వాసుదేవ్, బండారి సంజీయ్ కుమార్, ఆరె హర్షవర్ధన్, పొన్నం నిత్య శ్రీ, పల్నాటి కీర్తన, సామల జెయవర్మ, బండారి శాత్విక్‌లు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి, నవోదయ, సైనిక్, టీజీ గురుకులాల్లో సీట్లు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కల్లెపు సమ్మయ్య, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు, విద్యార్థినులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి ఆశీర్వదించారు. డైరెక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ, “మా పాఠశాలలో చదివి స్టేట్ ర్యాంకులు సాధించి, గురుకులాల్లో సీట్లు సంపాదించిన మా విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించి, తమ తల్లిదండ్రులకు, గురువులకు, స్వగ్రామానికి మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నాను” అని చెప్పారు. అంతేగాక, ఈ విజయంలో సహకారం అందించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక న్యాయ సాధనకు కార్మిక ఉద్యమం




### ➲ సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సామాజిక న్యాయ సాధన లక్ష్యంగా కార్మిక వర్గం ముందుకు సాగాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ మాసాన్ని ‘మహనీయుల మాసం’గా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14), బాబు జగ్జీవన్ రామ్ జయంతి (ఏప్రిల్ 5), మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి (ఏప్రిల్ 11), బీ.టి. రణదీవే వర్ధంతి (ఏప్రిల్ 6) వంటి మహనీయుల కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సామాజిక న్యాయ ఉద్యమ నిధిని హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో బుధవారం సేకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ, భారత్‌లో కుల వివక్షత ఇంకా గాఢంగా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పని ప్రదేశాల్లో ఇంకా వివక్షత అనుభవిస్తున్నామని అన్నారు. కులం, మతం, లింగం, ప్రాంతం వంటి అంశాలు కార్మిక వర్గ ఐక్యతకు అడ్డుగా మారుతున్నాయని రమేష్ చెప్పారు. దోపిడిదారులు, సామాజికంగా అగ్ర వర్గాలు ఈ విభేదాలను ప్రోత్సహిస్తూ కార్మిక వర్గాన్ని విభజించేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ పాలనలో మైనారిటీలు, మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం ఈ దాడులను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నయా ఉదారవాద విధానాలు, మతతత్వ ధోరణుల్ని ఎదుర్కొంటూ సామాజిక న్యాయ సాధనకు కార్మిక వర్గం బలమైన పోరాటం చేయాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మెట్టు రవి, జీఎంహెచ్ యూనియన్ నేతలు కాయిత కళావతి, ఎలుకటి అనిల్, బి. రాజు, అల్లం వంశీ, శ్రీలత, రజిని, సబీరా, రమదేవి, రాధిక తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కందగట్ల స్వప్నకు పీహెచ్‌డీ డిగ్రీ

## ➲ ఔషధ పరిశోధనకు జాతీయ గుర్తింపు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** హనుమకొండ గోపాలపురానికి చెందిన కందగట్ల స్వప్నకు చైతన్య (డీమ్డ్ టు బీ) విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్ డీ డిగ్రీ లభించింది. ఆమె "తెలంగాణ గిరిజన ప్రాంతాల ఎథ్నో మెడిసిన్‌ల ప్రమాణీకరణ, వాటి ఆధారంగా ప్రభావవంతమైన ఔషధాల అభివృద్ధి" అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ ప్రతిష్టాత్మక డిగ్రీను అందుకున్నారు. స్వప్న 2021లో హనుమకొండ కిషన్‌పురాలోని చైతన్య విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగంలో పీహెచ్.డీ కార్యక్రమంలో చేరారు. ఆమె పరిశోధనను చైతన్య విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగానికి చెందిన డా. సృజన ప్రధాన పర్యవేక్షకురాలిగా, కాకతీయ యూనివర్శిటీ జంతు శాస్త్ర విభాగ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి సహా పర్యవేక్షకుడిగా నడిపించారు. పీహెచ్.డీలో చేరే ముందు స్వప్న, ప్రొఫెసర్ ఇస్తారి ఆధ్వర్యంలోని జంతు శాస్త్ర విభాగంలో సీనియర్ రిసెర్చ్ ఫెలో (ఎస్ ఆర్ఎఫ్)గా పనిచేశారు. ఆమె పరిశోధనలో తెలంగాణ గిరిజన ప్రాంతాల్లో వాడే సంప్రదాయ ఔషధ విధానాలను శాస్త్రీయంగా ధృవీకరించడమే కాక, వాటి నుంచి హెచ్ఐవీ వంటి వైరస్‌లపై ప్రభావం చూపే ఔషధ అణువులను గుర్తించారు. 2024లో పరిశోధన పూర్తిచేసిన ఆమె, అదే ఏడాది భారత పేటెంట్ కార్యాలయంలో పేటెంట్‌కు దరఖాస్తు చేశారు. ఈ మధ్యే ఆ పేటెంట్ మంజూరవడం గర్వకారణం.బుధవారం హైదరాబాద్‌లోని చైతన్య విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వైవా–వోస్ కార్యక్రమంలో, ఢిల్లీ ఫార్మసీ యూనివర్శిటీ ప్రొఫెసర్ ప్రవీణ్, చైతన్య విశ్వవిద్యాలయ ఆర్ అండ్ డీ డీన్ ప్రొఫెసర్ క్రిస్టఫర్, ఫార్మసీ విభాగ అధ్యాపకులు ప్రొఫెసర్ సారిక, జగదీష్ తదితరుల సమక్షంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ. రవీందర్ ఆమెకు పీహెచ్.డి. డిగ్రీను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు మరియు కుటుంబ సభ్యులు స్వప్నకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామీణ వైద్య పద్ధతులకు శాస్త్రీయ బలాన్ని చేకూర్చేలా స్వప్న చేసిన ఔషధ పరిశోధన, భవిష్యత్తు ఆరోగ్య రంగానికి మేలు చేసే దిశగా ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు

# నాగభూషణం ఆశయాలను కొనసాగిస్తాం

- టీపీటీఎఫ్ నాయకులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల పరమపదించిన టీపీటీఎఫ్ సీనియర్ నాయకుడు, ఉద్యమ నేత పెద్దోజు నాగభూషణం సంతాప సభ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అశోక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నే పోయిన తిరుపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్, టీపిటీఎఫ్ పూర్వ రాష్ట్ర, జిల్లా నాయకులు బి.కొండల్ రెడ్డి, టి.హనుమాన్లు, మైస శ్రీనివాసులు, బెల్లంకొండ రమేష్, టీ.పురుషోత్తం, కటిక మల్లయ్య, రామ బ్రహ్మచారి, కృష్ణయ్య, ప్రొఫెసర్ వినయ్ బాబు, శంకర్, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ప్రకాశరావు, పూర్వ సంపాదకులు బయలు స్వామీ, పీడీఎస్ యూ పూర్వ విద్యార్థులు కె.సదానందం, బండి కోటీశ్వర్, ఎన్.అప్పారావు, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్, అరుణోదయ నాయకులు ఎన్.చంద్రమౌళి, దయాకర్, భూతం సారంగపాణి, టీపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి, కార్యదర్శి బెల్లంకొండ పూర్ణచందర్, పి.మనోజ్, కె.ఉమేష్, వెంకటేశ్వర్లు, ఎండీ.జహీరుద్దీన్, నారాయణ రెడ్డి, రాజేష్, హరిప్రసాద్, జి.వెంకటేశ్వర్లు, కె.బుచ్చ చారి, బి.జగన్మోహన్, జి.దినేష్, బి.రవీందర్, ఎం.వెంకటేశ్వర్లు, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు, పెద్దోజు నాగభూషణం టీపీటీఎఫ్‌ను తెలంగాణ ప్రాంతానికి విస్తరింపచేసే దిశగా గొప్ప కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ సంఘం తెలంగాణలో బలంగా ఎదగగలిగిందని ప్రశంసించారు. ఉపాధ్యాయుడిగా పాఠశాలలో బోధనకే పరిమితం కాకుండా, సామాజిక స్పృహతో ప్రజల కోసం పనిచేశారని, వివిధ ప్రజా సంఘాల మధ్య బలమైన సమన్వయం కలిగి, అనేక ప్రజోపయోగ కార్యక్రమాల్లో ముందుండి పనిచేశారని తెలిపారు. నాగభూషణం జీవితం మొత్తం సమాజ ఉద్ధరణకే అంకితమైందని, జ్ఞానవంతమైన సమాజ నిర్మాణం కోసం నిరంతరం తపించారని పేర్కొన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడానికి ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని, ఆయన ఆశయాల సాధన కోసం టీపీటీఎఫ్ సంఘం పని చేస్తుందన్నారు.

# బీజేపీ క్రియాశీల కార్యకర్తల సదస్సు



**వరంగల్ వాయిస్, గణపురం:** గణపురం మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ క్రియాశీల కార్యకర్తల సదస్సు వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత 11 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 5వ స్థానం దక్కించుకుంది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలతో ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తోంది,"అని అన్నారు. అలాగే ఈ నెల 10, 11, 12 తేదీల్లో "గావ్ / బస్తీ చలో" అభియాన్‌ను నిర్వహించాలని సూచించారు. మండల అధ్యక్షుడు నవీన్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "జై బీమ్ – జై బాపు – జై రాజ్యాంగం" కార్యక్రమం ఓ దొంగ నాటకం లాంటిదని ఆయన విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనేక మార్లు సవరిస్తూ, ఆయనను ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించడమే కాకుండా న్యాయశాఖ మంత్రిత్వానికి రాజీనామా చేయించేలా చేసింది. 1975లో ఇందిరాగాంధీ స్వార్థానికి గాను ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమానించింది. అంతేకాదు, రాజ్యాంగంలో లేని 'సెక్యులర్' పదాన్ని చేర్చి హిందువులకు అన్యాయం చేసింది." "దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ విలువలు తెలియవా?" అని ప్రశ్నించారు. "ఇవాళ వారు రాజ్యాంగం గురించి మాట్లాడడమే విడ్డూరం. వీరికి ఆ పవిత్ర గ్రంథాన్ని ముట్టుకునే అర్హత లేదు" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మిట్ట కుమార్, సీనియర్ నాయకులు మాధవరావు, సమ్మిరెడ్డి, పున్నం చెందర్, మంద మహేష్, ఆకుల శ్రీను, రాజా నర్సు సమ్మయ్య, నరేష్, కృష్ణ రెడ్డి, రాజశేఖర్, అశోక్, రమేష్, సంపత్, వేముల రమేష్, దేవేందర్, నరేందర్ సాయి, భిక్షపతి, మహిళా నాయకులు భారతమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చేనేత కార్మికుడి మృతి



**వరంగల్ వాయిస్, జనగామ :** తరతరాలుగా కులవృత్తిగా చేనేతపై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్న బింగి శ్రీహరి (55) అనే చేనేత కార్మికుడు, అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం కన్నుమూశారు. తీవ్ర ఆకలి, అస్వస్థత కారణంగా ఆయన ఆరోగ్యం క్షీణించిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు వేముల బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోర్నాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు కామిని శ్రీనివాస్ సహా పలువురు సంఘ సభ్యులు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చేనేత కార్మిక కుటుంబాలు చాలా కష్టాలలో జీవిస్తున్నాయని, బింగి శ్రీహరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ తరహా కుటుంబాలకు ఆదరణ అవసరమని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలంటూ నల్ల సత్యనారాయణ, దేవసాని రమేష్, బింగి కైలాసం, భాస్కర్ తదితరులు పిలుపునిచ్చారు.

# హంస సేవపై గ్రామ బలిహరణ



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఐదవ రోజు బుధవారం ఉదయం హంస సేవపై గ్రామ బలిహరణము కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవాలయం నుంచి పెద్ద అయ్యగారు ఇంటి వరకు పెరిక వాడ మీదుగా బురుజు దగ్గర హనుమాన్ గాంధీ విగ్రహం కటిక వాడ కురుమవాడ మీదుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాతలు వద్దిరాజు శ్యాంసుందర్ రావు, లక్ష్మీకాంతరావు, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరమణ, నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన పూజారి తిరుమల శ్రీధర్ ఆచార్యులు, ఈవో వెంకట్రావు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, కెడల జనార్ధన్ పద్మ, మంతిని సునీత, ఉత్సవ కమిటీ శ్రీ రామ భజన మండలి కురుమ కుల కర సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కూలీలు హాజరయ్యేలా చూడాలి

## అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాసరావు



**వరంగల్ వాయిస్, దామెర :** ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో కనీసం 100 మంది కూలీలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాసరావు సూచించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి పనికి హాజరయ్యేలా గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రోత్సహించాలన్నారు. బుధవారం దామెర ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి వేతనమైన రూ.307లను అందుకోవాలంటే కనీసం ఐదు గంటలపాటు కూలీలు పనిచేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సరీలలో మొక్కలు 100శాతం బతికేలా చర్యలు తీసుకోవాలని, ఉదయం మరియు సాయంత్రం నీరు పట్టే విధంగా మనసేవకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మడి కల్పన, ఏపీవో శారద, పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# టైలరింగ్ హబ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**◆ నగర్ మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ వాయిస్, బల్దియా :** ఇందిర మహిళా శక్తి పథకం క్రింద గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో టైలరింగ్ హబ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని నగర్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా విభాగానికి చెందిన కమ్యూనిటీ ఆర్గనైజర్లతో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా దుస్తులు కుట్టడానికి వీలుగా కటింగ్ చేసి అందించడం పాటు కాజా బట్టన్స్ కుట్టి అందించే మిషన్లను బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున టైలరింగ్ హబ్ లను(ఒక్కో యూనిట్ రూ.20 లక్షల వ్యయంతో) బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. "వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్" స్కీంలో భాగంగా ప్రభుత్వం వరంగల్ జిల్లాకు మిర్చి ప్రొడక్ట్ ఎంపిక చేసి కోటి రూపాయలు మంజూరు చేసినందున మిర్చి పౌడర్ యూనిట్ స్థాపించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ సూచించారు. అదేవిధంగా స్ట్రీట్ ఫుడ్ యూనిట్ ఏర్పాటు చేయుటకు గాను ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసినందున ఎన్ఐటీ వద్ద స్ట్రీట్ ఫుడ్ యూనిట్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలన్నారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలోని స్వయం సహాయక మహిళా బృందాలకు (ఎస్ హెచ్ జీ) బల్దియా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారికి సారీ రోలింగ్, టైలరింగ్ టై అండ్ డై మగ్గం వర్క్ లు, హ్యాండ్ ఎంబ్రాయిడరీలకు సంబంధించి బల్దియా పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గానికి 10 వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి 10, వర్ధన్నపేట నియోజకవర్గానికి 6, పరకాల నియోజకవర్గానికి 3 సెంటర్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నారు. ఈ శిక్షణను ఎస్ హెచ్ జీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రేటర్ నగర పరిధిలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పండ్లను ఇచ్చే మొక్కలను నాటి వాటి నిర్వహణను ఎస్ హెచ్ జీలు చూసేలా ప్రణాళిక లు సిద్ధం చేయాలని హార్టికల్టర్ అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అలివేలు, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, టీఎంసీ రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీలత, సఫియా, రమ, సకినాల రమేష్, నాగరాజు రాజ్, కుమార్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపూర్‌లో బడిబాట



**వరంగల్ వాయిస్, చిట్యాల :** భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని తిరుమలాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ మన ఊరిలో మన ప్రభుత్వ ఉచిత విద్య ఉండగా ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ, శృతి, ప్రకృతి రిషిదర్, అగ్ని, రనీష్, రితిక, శాలిని, ఆద్య, విద్యార్థిని, విద్యార్థులు, వర్తమాన గేయ రచయిత దాసారపు నరేష్, కొర్రి సాంబశివరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జై బాపు- జై భీం- జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**దూదిపాల బుచ్చిరెడ్డి**




**వరంగల్ వాయిస్, శాయంపేట :** జై బాపు, జై భీం, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి నాయకులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్య పల్లి, ప్రగతి సింగారం గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు- జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని మార్చాలనడం బీజేపీ పతనానికి నాంది అని అభివర్ణించారు. రాజ్యంగంతోనే బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రం రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ ఇంచార్జి ప్రణయ్ దీప్, కాంగ్రెస్ నాయకులు చల్లా చక్రపాణి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారెపల్లి రవీందర్, రఘుపతి రెడ్డి, ఆది రెడ్డి, కృష్ణమూర్తి, చిందం రవి, నిమ్మల రమేష్, హైదర్, సమ్మిరెడ్డి, భాస్కర్, రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దుతాం

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**

**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులతో ఆదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ఉదయం పట్టణంలో పర్యటించి పలు ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టబోయే అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో పరిశీలించారు. పట్టణానికి నలువైపులా ఉన్న ప్రాంతాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెట్టారు. పెరుగుతున్న అవసరాలు, జనాభా కనుగుణంగా జంక్షన్లను అభివృద్ధి పరుస్తూ రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోనున్నారు. ముందుగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న బతుకమ్మ కుంట రహదారి సెంటర్ ను పరిశీలించారు. అదే విధంగా ట్రాఫిక్ కంట్రోల్ రూమ్, బస్ స్టాండ్ నుంచి హనుమకొండ వెళ్లే రోడ్, నెహ్రు పార్క్, రోడ్లు భవనాలు శాఖ అతిథి గృహం, జనగామ పట్టణం నుంచి హైదరాబాద్ వెళ్లే రహదారి ప్రాంతాలను సందర్శించి జంక్షన్లను పరిశీలించారు. సదరు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సహాయ ఇంజినీర్ మహిపాల్ ఉన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

**వరంగల్ వాయిస్, జనగామ :** పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు గృహ వనరులకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం పెంచినందుకు బుధవారం జనగామ పట్టణ కేంద్రంలోని బాణాపురం ఐదవ వార్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధరావత మహేందర్, సీపీఎం శాఖ కార్యదర్శి మాట్లాడుతూ గ్యాస్ ధర పెంచడం వలన నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరుగుతాయని, దీనివల్ల సాధారణ ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు సామాన్య పేద మధ్యతరగతి వారు గ్యాస్ ధర చూస్తే కట్టెలపోయ్యే మేలు అనే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గ్యాస్ ద్వారా ప్రజల వల్ల పెట్రోల్ డీజిల్ పై ఎక్సైజ్ సుఖాన్ని ఎలివేటర్కు రెండు రూపాయలు చొప్పున పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. దీనివల్ల నిత్యావసరాలపై ఎక్కువ భారం పడుతుంది. కాబట్టి పెంచిన గ్యాస్ ధర,పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలన్నారు. లేకుంటే కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి భూనాద్రి వెంకటేష్, నాయకులు రజియా బేగం, మాచర్ల కుమారి, అర్చన, ఇంజ అన్నపూర్ణ, గుగ్గిళ్ల పద్మ, ఆంజనేయులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకుల సంఘం ఎన్నిక



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని దామెర గ్రామ ఆరె కుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా, హింగే బాబురావు, హింగే నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా హింగే రాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడు హింగే నాగేష్, ప్రధాన కార్యదర్శి హిందీ రవీందర్, ఉప ప్రధాన కార్యదర్శి దుర్గణాల యోగేశ్వర్, కోశాధికారి సండే కారు సంతోష్ బాబు, కార్యవర్గ సభ్యులు మాటేటి కిషన్, శిరూరి సుగుణాకర్ రావు, హింగే అరవింద్ కుమార్, హింగే సత్యనారాయణ, సూకీనే పెద్దన్న, హింగే రవీందర్, మోతే శంకర్రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పేదవాడి కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**వరంగల్ వాయిస్, రాయపర్తి :** పాలకుర్తి నియోజక వర్గం రాయపర్తి మండలం కోలన్ పల్లిలో సన్న బియ్యం లబ్ధిదారుడైన చిట్యాల పెద్ద సోమయ్య రాజనర్సమ్మ దంపతుల ఇంట్లో బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్న బియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు. లబ్ధిదారులను నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ధనిక తేడాలు లేకుండా సన్నబియ్యాన్ని రేషన్ ద్వారా అందించి కడుపునిండా భోజనం చేసే అవకాశం కల్పించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అందుకు నియోజకవర్గ ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపట్టిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ అనే సూక్తులతో బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇంటి యజమాని దంపతులకు నూతన వస్త్రాలను అందించడం జరిగింది. అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీసీఓ నీరజ, డీఆర్డీఓ కౌసల్య దేవి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, రాయపర్తి తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

**➲ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ వాయిస్, బల్దియా :** జాబ్ మేళా నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఈ నెల 11న వరంగల్ ఏంకే నాయుడు కన్వెన్షన్ హాల్ లో ఉదయం 9.30 గంటల నుంచి నిర్వహించనున్న జాబ్ మేళాను విజయ వంతం చేయడానికి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కమిషనర్ సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందులో సుమారు 60 కంపెనీలు పాల్గొనే అవకాశం ఉన్నందున జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగ యువత సంఖ్య కూడా భారీగానే ఉండే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ విభాగం నుంచి సౌకర్యాలు కల్పించడానికి అధికారులు ఆయా విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ, మంచి నీటి సరఫరా, తదితర సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఎంహెచ్ఓ డా.రాజేష్, టీఎంసీ రమేష్ పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా

బుధవారం 09 ఏప్రిల్ 2025



# అవును.. నేను ఒంటరినే..



అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు. దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు–ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది.

# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ప్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు బైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి–టైనట్లు–టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు– టీఎఫ్‌ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు–సమాచారం.



# లెనిన్‌గా.. అక్కినేని అఖిల్



అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంట్టంల్గ□న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు– క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండిరగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు– సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.,

# శరవేగంగా ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో..

22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు



ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# ఇక ఊరుకునేది లేదు

- జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ లీ
- ఘనంగా వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం
- నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో అధికారంలో ఉన్న పార్టీలు ఊరిస్తూ ఉత్తిత్తి వాగ్దానాలతో కాలం గడుపుతున్నాయని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాసత్ అలి ఆరోపించారు. ఇప్పటికే చాలా కాలం ఓపిక పట్టాం.. ఇక ఊరుకునేది లేదంటూ ఆయన ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇక పోరు బాట పట్టక తప్పదన్నారు. ఈ మేరకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం వరంగల్ పండ్ల మార్కెట్ సమీపంలోని తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘంలో జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాసత్ అలి మాట్లాడుతూ టీయూడబ్ల్యూజేకు 70 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. దేశ వ్యాప్తంగా తెలంగాణ సంఘానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పాత్రికేయుల ఏకృత, స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని ప్రకటించారు. అంకిత భావం, త్యాగం, క్రమశిక్షణ కలిగిన సభ్యులతో ఐజేయూ అందరి మన్ననలను పొందుతోందన్నారు. పోరాటాలు, ఉద్యమాలకు నెలవు మన యూనియన్ అని చెప్పుకొచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నందునే రాష్ట్రంలో ఐజేయూకు ఇంత గుర్తింపు అభించిందన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక..**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలను బుధవారం తూర్పు జర్నలిస్టుల పరపతి సంఘంలో ఎన్నికల అధికారి రంగనాథ్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శికి మట్టా దుర్గాప్రసాద్ తోపాటు ఇ.అజయ్ కుమార్ పోటీ పడడంతో ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన అన్ని పదవులు ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్షుడిగా శ్రీరాం రాంచందర్ రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. శ్రీరాం రాంచందర్ తోపాటు అలువాల సదాశివుడు నామినేషన్ వేసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ సదాశివుడి నామినేషన్ ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. దీంతో శ్రీరాం రాంచందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అయింది. అదే విధంగా మూడు ఉపాధ్యక్ష పదవులకు ముగ్గురు మాత్రమే నామినేషన్ వేయడంతో వారు ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. ఎన్నికైన వారిలో జన్ను స్వామి, కూర్ల వెంకటేశ్వర్లు, ఎన్.జగదీశ్ ఉన్నారు. అదే విధంగా కోశాధికారిగా గోపికృష్ణ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. సంయుక్త కార్యదర్శులుగా మొత్తం ఆరుగురు నామినేషన్లు వేయగా అందులో నాలుగు నామినేషన్లను తిరస్కరించడంతో ఇద్దరు బొమ్మగాని సతీష్ కుమార్, చింతనూరి రాజు మాత్రమే మిగిలారు. మొత్తం ముగ్గురు సంయుక్త కార్యదర్శులకు గాను ఇద్దరు మాత్రమే మిగలడంతో వారు ఏకగ్రీవంగా గెలిచినట్లు వెల్లడించారు. అదే విధంగా 16మంది కార్యవర్గ సభ్యులకు గాను 13 మంది మాత్రమే నామినేషన్ వేయడంతో వారు కూడా ఏకగ్రీవమయ్యారు. ప్రధాన కార్యదర్శికి ఇద్దరు పోటీ పడడంతో హోరా హోరీగా పోటీ సాగింది. చివరకు పూర్వపు ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్ 150 పై చిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

## యుద్ధానికి సిద్ధం కావాలి :

**- రాం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

పాత్రికేయ వృత్తి ప్రమాదంలో పడిందన్నారు. కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. అధికార పార్టీపై ఒత్తిడి పెంచకపోతే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కళగానే మిగులుతుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ హెచ్చరించారు. రోడ్డు మీదికి రావాలి.. మన గళం వినిపించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. అప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి మన హక్కులను సాధించుకోగలుగుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీద్దామన్నారు. జర్నలిస్తుల భద్రతకోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, గడ్డం కేశవమూర్తి, పి.వేణుమాధవ్, గాడిపెల్లి మధు, సంగోజు రవి, జన్ను స్వామి, కె.వెంకటేశ్వర్లు, రంగనాథ్ తోపాటు 13 మండలలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.









# 27న బీఆర్ఎస్ రజితోత్సవ సభ

- లక్షలాదిగా తరలి వెళదాం..
- 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్ వాయిస్, ఐనవోలు :** వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల కేంద్రంలో రజితోత్సవ సభకు జన సమీకరణకు మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. మన పార్టీ బలోపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు నాడు కేసీఆర్ చేసిన పనులే మనకు శ్రీరామరక్ష అన్నారు. ఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. రైతును రాజు చేసింది కేసీఆర్, అయితే ఆ రైతు వెన్నెముక విరిచింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి, వారందరికీ అండగా నేనున్నాను, పార్టీ ఉందని స్పష్టం చేశారు. తండాలను గ్రామపంచాయతీలు చేసిన మహోన్నతమైన వ్యక్తి మన కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదని మండిపడ్డారు. రానున్న స్థానిక ఎలక్షన్లో మన సత్తా చాటల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. రానున్నది మన ప్రభుత్వమే కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం కష్టపడాల్సిన బాధ్యత ఉందని దిశా నిర్ధేశం చేశారు. ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన 100 సీట్లు మనకు పక్కా వస్తాయన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది. ఈ రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ల్యాండ్ సర్వేలో ఉచిత శిక్షణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్, నాబార్డ్, ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఉమ్మడి వరంగల్ కు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ల్యాండ్ సర్వేయర్ (ఇంటర్ పాస్ లేదా ఐటీఐ సివిల్, డిప్లొమా సివిల్), ప్లంబింగ్ శానిటేషన్ (8 లేదా ఎస్ఎస్ సీ), ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ (ఎస్ఎస్ సీ) విద్యార్హతలతో కోర్సులలో మూడు నెలల ఉచిత శిక్షణతో పాటు ఉపాధి కల్పించనున్నట్లు నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, హాస్టల్ సదుపాయం, ఉచిత సేఫ్టీ టీషర్ట్, హెల్మెట్, ఉచిత స్టేషనరీ శిక్షణానంతరము సర్టిఫికెట్, నిర్మాణ రంగంలో లిమిటెడ్ ఎం ఎన్ సి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాతోపాటు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఇటీవల జారీ చేసిన కులం, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికెట్స్, నాలుగు ఫోటోలు తీసుకొని టీటీడీసీ క్యాంపస్ ఎమ్మార్వో ఆఫీస్ ఎర్రగట్టుగుట్ట హసన్ పర్తి జిల్లా హనుమకొండ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు ఇంచార్జి డి.ప్రసాద్ సెల్ నెంబర్ 9441975438 లో సంప్రదించాలన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com